అనుమతులకు అవస్థలు

మున్సిపాలిటీలో ఇళ్ల నిర్మాణానికి ఇబ్బందులు

రుణం కోసం చూస్తున్న ఉద్యోగులకూ తప్పని వెతలు

రాజంపేటలోనూ అదే పరిస్థితి

ఇళ్లు నిర్మించాలంటే ఎన్నో రకాల నిబంధనలు పాటిస్తూ అనుమతులు తీసుకోవల్సి ఉంటుంది. బ్యాంకు రుణంపై ఆధారపడి ఇళ్లు నిర్మాణం చేపట్టే వారు అనుమతులు లేకుండా ముందుకు వెళ్లలేరు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికీ ఇంకా రికార్డులు పూర్తి కాకపోవడంతో ఇంటి నిర్మాణం చేసుకునేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 25: గ్రామ పంచాయతీ నుంచి ఆసిఫాబాద్ మున్సిపాలిటీగా మారుస్తూ 2023లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. 2024 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రావాల్సి ఉంది. ఆకగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం తదనంతరం పరిణామాలతో ఫిబ్రవరి 1 నుంచి మున్సిపాలిటీగా అమల్లోకి వచ్చింది. ఇప్పుడు ఇదే ఇంటి నిర్మాణాలు చేసుకునేవారికి ఇబ్బందిగా తయారైంది.

ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంకా రికార్డుల బదిలీలతో పాటు డిజిటల్ కీ మున్సిపాలిటీ నక్ష మున్సిపల్ అధికారులకు అందలేదు. దీంతో ఇంటి నిర్మాణాలకు ఇచ్చే అనుమతులు ఎక్కడికక్కడే ఆగి పోయాయి. ఇంటి నిర్మాణం అనుమతి కోసం టీఎస్-బీ పాస్‌లో వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. కాగా మున్సిపాలిటీ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో ఆన్‌లైన్‌లో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చూపడంలేదు. దీంతో మున్సిపాలిటీ పరిధిలో పర్మిషన్ల పంచాయతీ కొనసాగుతోంది.

మున్సిపల్ సేవలకు..

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ప్రక్రియ ఆన్‌లైన్‌లో పొందుపరచక పోవడంతో అన్ని రకాల మున్సిపల్ సేవలకు అడ్డంకులు తప్పడంలేదు. నూతన గృహ నిర్మాణానికి అనుమతులు, మోటేషన్స్ తదితర సేవలకు బ్రేక్ పడింది. గతంలో గ్రామపంచాయతీ ఉండగా పది నుంచి 15 ఇంటి నిర్మాణ అనుమతుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులువచ్చేవి. మున్సిపాలిటీగా మారడంతో దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నప్పటికి ప్రభుత్వం మున్సి పాలిటీగా పూర్తి స్థాయి నిర్మాణం చేపట్టక పోవడంతో అనుమతులు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. దీంతో పాటు బ్యాంకుల రుణంపై ఆధారపడి ఇంటి నిర్మాణం చేపట్టే వారికి ఖచ్చితంగా అనుమతుల అవసరం ఉంటుంది. ఐదు నెలలుగా ఎలాంటి అనుమతులు రాకపోవడంతో ఇటు వెంచర్ల యాజమానులు, ఉద్యోగులకు ఎదురు చూపులు తప్పడం లేదు.



ఆసిఫాబాద్ మున్సిపల్ కార్యాలయం

డిజిటల్ కీ విడుదల కాలేదు..

భుజంగరావు, మున్సిపల్ కమిషనర్



ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన డిజిటల్ కీ విడుదల కాలేదు. మున్సిపాలిటీకి సంబంధించిన సరిహద్దులు చూపే నక్ష రెవెన్యూ అధికారులు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికీ అందలేదు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాం. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలోని జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను మాత్రమే జారీ చేస్తున్నాం. ఇతర అనుమతులు డిజిటల్ కీ విడుదల అయిన తర్వాతనే ఇచ్చే అవకాశం ఉంటుంది. త్వరలోనే డిజిటల్ కీ రానుంది.

రాజంపేటలోనూ అదే పరిస్థితి..

ఆసిఫాబాద్‌ను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ షెడ్యూల్ ఐదో ప్రాంతంలో ఉన్న రాజంపేటను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 20 వార్డులతో కూడిన మున్సిపాలిటీగా ఆసిఫాబాద్‌కు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. కాగా రాజంపేట గ్రామ పంచాయతీ ఏర్పాటుపై ఇప్పటి వరకు ఎలాంటి గెజిట్‌ను విడు దల చేయలేదు. దీంతో రాజంపేట పరిధిలోకి వచ్చే కాలనీవాసులకు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇంటి నిర్మాణాల కోసం అనుమతుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కాగజ్‌నగర్, జూన్ 25: కాగజ్‌నగర్ మండలం అంకుసాపూర్ గ్రామ శివారు సమీపంలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు రూరల్ ఎస్సై సోనియా తెలిపారు. అంకుసాపూర్ శివారులో గుర్తు తెలియని మృతి చెంది ఉన్నట్టు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించామని చెప్పారు. మృతి చెందిన వ్యక్తి 50 సంవత్సరాలు దాటి ఉంటుందని, శరీరంపై ఎలాంటి గాయాలు లేవన్నారు. ఆచూకి తెలిసిన వారు రూరల్ పోలీసులను సంప్రదించాలన్నారు. మృతదేహాన్ని సిర్పూరు(టి) ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచామని ఎస్సై తెలిపారు.

గుడుంబా విక్రయిస్తున్న ఒకరిపై కేసు

కాగజ్‌నగర్, జూన్ 25: కాగజ్‌నగర్ మండలం వంజీరి మన్నెవాడుకు చెందిన దుర్గం లక్ష్మణ్ మంగళవారం ఐదు లీటర్ల గుడుంబా అమ్ముతుండగా, పట్టుకొని కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్సై సోనియా తెలిపారు. గ్రామాల్లో గుడుంబా, నాటుసారా విక్రయిం చొద్దని తెలిపారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్, జూన్ 25: కాగజ్‌నగర్ కిమ్స్ ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. 19 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 10 మందికి శస్త్ర చికిత్సలు అవసరమున్నట్టు డాక్టర్లు నిర్ధారించారు. త్వరలోనే వీరికి శస్త్ర చికిత్సలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌శ్రీనివాస్, డాక్టర్ అనిత తెలిపారు. వైద్య శిబిరంలో అప్తమాలజిస్ట్ వసి, గోపి పాల్గొన్నారు.

భక్తుల ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 25: జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ గణేశ్ మందిర్‌లో మంగళవారం అంగరిక చతుర్థిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఒజ్జల శిరీష్ శర్మ, సూర్యనారాయణ శర్మ, శ్రీనివాస్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

» సమీక్షా సమావేశంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జూన్ 25: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టి మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి లక్ష్యాన్ని చేరుకునేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృతకార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో గ్రామ సంఘాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు, సహాయప్రాజెక్టు మేనేజర్లు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లతో మహిళా శక్తి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఉన్నతి- తెలంగాణ ప్రగతి లక్ష్యంతో మహిళలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా శక్తి ద్వారా 15 రకాల కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అందులో భాగంగానే పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే పనిని వారికే అప్పగించిందని తెలిపారు. మహిళా శక్తి కింద మైక్రో ఎంట్రప్రెన్యూర్స్, కుట్టు కేంద్రాలు, పాడి పశువులు, సంచార మత్స్య విక్రయ ఔట్లెట్లు, మిల్క్ పార్లర్స్, మీసేవ, ఈవెంట్ మేనేజ్‌మెంట్, మహిళా క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ వంటి 15 రకాల కార్యకలాపాలు చేపట్టేందుకు మండలాల వారీగా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లాలో గల మహిళా సంగాలకు 78 మీసేవ కేంద్రాలు నెలకొల్పడం ద్వారా ఆదాయం సమకూ ర్చుకోవచ్చన్నారు. ఔత్సాహిక మహిళా సంఘాలను చేపల పెంపకం వైపు ప్రోత్సహించాల న్నారు. ఆయా మండలాల్లో అవసరమైన మహిళా శక్తి యూనిట్లను గుర్తించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. వ్యవసాయ యంత్రాలను అద్దెకు ఇవ్వడం ద్వారా మరింత ఆదాయం పొందవచ్చని అన్నారు. మిగిలిన మండలాల్లో వ్యవసాయ యంత్రాల యూనిట్లను ప్రారంభించాలన్నారు. ఈ కార్యాచరణ ప్రకారం వివిధ మండలాల్లో గల మమిళా సమాఖ్యలోని స్వయం సహాయక సంఘాల ద్వారా వివిధ యూనిట్లు నెలకొల్పడమే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. ఇందు కోసం మహిళలు బ్యాంకు రుణాలను, స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ పాల్గొన్నారు.

● రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని మంగళవారం కలెక్టర్ సందర్శించారు. ఈ నెల 24న ఆస్పత్రిలో సిజిరియన్ ద్వారా మగబిడ్డకు జన్మనిచ్చిన ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన లోబాడే శోభను అభినందించి పండ్లు అందజేశారు. . ఆపరేషన్ థియేటర్లలోని వసతులపై సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. ఆస్పతికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. రోగులకు వ్యాధి పూర్తిగా నయం అయిన తరువాతనే ఆస్పత్రి నుంచి పంపించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులతో రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అవసరమైన బెడ్లు, మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో కొనసాగుతున్న సదరం క్యాంపును సందర్శించారు. ఆసుపత్రిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించి క్యాంటీన్ ఏర్పాటుపై అధికారులు, మహిళా సంఘాలతో చర్చించారు. మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా ఆస్పత్రిలో వచ్చే రోగులకు, సంబంధికులకు నాణ్యమైన ఆహారం అందించాని, దీంతో మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, సూపరింటెండెంట్ చెన్న కేశవులు, వైద్యులు, సిబ్బంది, సహాయ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ శ్రీనివాసరావు



కౌటాలలో పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

బెజ్జూరు, జూన్ 25: మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులోని పోలీసులు మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం బెజ్జూరు మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డులను, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలో మావోల ప్రాబల్యం పూర్తిగా తగ్గి పోయిందని, అయినప్పటికీ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో పోలీసులు ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పక్కనే మహారాష్ట్రలో మావోలకదిలికలు అధికంగా ఉండడంతో ప్రాణహిత నది దాటి వచ్చే అవకాశం ఉన్నందున నిఘా పెట్టాలని సూచించారు. అలాగే పోలీసు స్టేసన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసే దిశగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట డీఎస్పీ కరుణాకర్, సీఐ సాదిక్ పాషా, ఎస్సై విక్రం తదితరులు ఉన్నారు.

కౌటాల: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చే ఎలాటి ఫిర్యాదు అయినా స్వీకరించి పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నిషేధిత గుట్కా, పొగాకు, గంజాయి, తదితర దందాలు జరగకుండా చూడాలని తెలిపారు.

సిర్పూర్(టి): పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు వస్తే తక్షణమే స్పందించాలని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సిర్పూర్(టి) పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎస్పీ కరుణాకర్, సిబ్బంది ఉన్నారు.

ప్రజా సమస్యలపై పట్టింపు కరువు



మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్, జూన్ 25: కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై పట్టింపు కరువైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కాగజ్‌నగర్ సీహెచ్‌సీని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సీహెచ్‌సీని నిర్మించి అన్ని వసతులు కల్పించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఇందులో వైద్యులను నియమించేందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కేవలం ఇన్‌చార్జిలతోనే నడుస్తోందన్నారు. సిర్పూరు నియోజకవర్గానికి ఎంతగానో ఉపయోగపడే ఈ ఆస్పత్రిని చిన్న చూపు చూడడం సరికాదన్నా రు. సిర్పూర్ ఎమ్మెల్యే స్వయంగా వైద్యుడు అయినప్పటికీ ప్రజలకు సేవలు అందించే ఆస్పత్రి సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు. ఇంతదైన్యస్థితి 30 పడుకల ఆస్పత్రి నిర్మించినా వైద్యులు, సిబ్బందిని పూర్తి స్థాయిలో భర్తీ చేయకపోవడంపై మండిపడ్డారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు మరో మూడు ఆస్పత్రిలకు ఇన్‌చార్జీగా బాధ్యతలున్నట్టు వివరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లుతెరిచి ప్రజా సంక్షేమంపై దృష్టి సారించి వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ మినాజ్, నాయకులు ఆవుల రాజ్‌కుమార్, నక్కమనోహర్, దాసరి నరేష్, రాజేష్ పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

- ఐటీడీఏ ఎదుట టీపీటీఎఫ్ నాయకుల ఆందోళన



ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

కెరమెరి, జూన్ 25: గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేసి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావు మాట్లాడుతూ పాలకులు గిరిజన సంక్షేమ శాఖపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో సవరించిన సర్వీసురూల్స్‌ను వెంటనే విడుదల చేయాలని, జీవో .317 అప్పీళ్లను పరిష్కరించి గతంలో ప్రాతినిద్యం చేసిన సమస్యలను పరిష్కరించాలని కోరారు.. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐటీడీఏ ఏపీఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామేశ్వర్, జ్ఞానేశ్వర్, కుమరం భీం జిల్లా అధ్యక్షుడు అర్జున్, వెంకటేశ్వర్, శ్యాంరావు, నారాయణ, విశ్వనాథ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఉపాధ్యాయులను నియమించాలి

సిర్పూర్(యు), జూన్ 25: ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం మండల వీటీడీఏ చైర్మన్ కుమ్ర భీంరావు పీవో కుష్బు గుప్తాకు అదనపు ఉపాధ్యాయులు నియమించాలని వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారని చెప్పారు. మొత్తం 92 మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

108లో ప్రసవం : కవలల జననం



కవల పిల్లలను అందజేస్తున్న సిబ్బంది

వాంకిడి, జూన్ 25: మండలంలోని పిప్పర్‌గోంది గ్రామానికి చెందిన గర్భిణి 108 అంబులెన్స్ కవల పిల్లలను జన్మనిచ్చింది. పిప్పర్‌గోంది గ్రామానికి చెందిన జాదవ్ సురేఖకు నెలలు నిండడంతో మంగళవారం ఉదయం పురిటి నొప్పులు రావరడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సవాచారం అందించారు. పిప్పర్‌గోంది గ్రామంలోని గర్భిణి ఇంటికి వెళ్లిన 108 వాహన సిబ్బంది ఆమెను వాహనంలో వాంకిడి ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో జాదవ్ సురేఖకు పురిటి నొప్పులు అధికమయ్యాయి. వాహనాన్ని ఆపిన 108 సిబ్బంది ఈఎంటీ అంజద్, పైలెట్ భీంరావు గర్భిణి కుటుంబ సభ్యుల సహా యంతో అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. దీంతో గర్భిణి జాదవ్ సురేఖ కవలలను జన్మనిచ్చింది. అనంతరం తల్లి బిడ్డలను వాంకిడి వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు.



స్కాలర్‌షిప్ అందజేసిన జీఎం



స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న జీఎం మనోహర్

మందమర్రిటౌన్, జూన్ 25: స్థానిక జీఎం కార్యాలయంలో కేకే 5 గనికి చెందిన ఆఫీస్ సూపరింటెండెంట్ సముద్రాల బుచ్చయ్య కుమారుడు సముద్రాల సాకేత్ ఎంబీబీఎస్ ఫైనల్ ఆర్కే ఓసీపీలో ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న దుంపటి శంకర్ కుమార్తె దుంపటి అనిల ఎంబీబీఎస్‌ఫైనల్ విద్యార్థులకు రూ. 10 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు మంగళవారం మందమర్రి జీఎం మనోహర్ అందజేశారు. సింగరేణి ఉద్యోగుల పిల్లల ఉన్నత చదువులు, ఉజ్వల భవిష్యత్తే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, నాయకులు అక్బరలీ, సీఎంవోఏ అధికారి ఫైడీశ్వర్, పీఎం శ్యాంసుందర్, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

మందమర్రిటౌన్, జూన్ 25: ఇటీవల రాష్ట్రస్థాయి, కోలిండియా క్రీడల్లో హాకీలో క్రాంతి కిరణ్ ప్రథమ బహుమతి, బాడీబిల్డింగ్‌లో వెంకటస్వామి ద్వితీయ బహుమతులు సాధించగా మంగళవారం జీఎం మనోహర్ సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచీ సెక్రటరీ సత్యనారాయణ, అక్బరలీ, అధికారుల సంఘం నాయకుడు ఫైడీశ్వర్, పీఎం శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, గ్రౌండ్ ఇన్‌చార్జీ తిరుపతి పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బీఎంఎస్ నాయకులు

శ్రీరాంపూర్, జూన్ 25 : కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని బీఎంఎస్ ప్రతినిధుల బృందం మంగళవారం ఢిల్లీలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పెన్షన్లు, సురక్ష, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, బొగ్గు పరిశ్రమ కార్మికుల పెన్షన్ ఫండ్‌లో ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్‌కు రూ.15000 వేతనంపై 1.16 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న విధంగా బొగ్గు పరిశ్రమల యాజమాన్యాలు జమ చేసేలా చూడాలని, అయా విషయాలపై కేంద్ర మంత్రితో చర్చించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో బీఎంఎస్ బొగ్గు గనుల ఇన్‌చార్జి, సీఎంపీఎఫ్, జేబీసీసీఐ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఎబికెఎంఎస్ అధ్యక్షుడు టికేశ్వర్ సింఘ్, ప్రధాన కార్యదర్శి సుధీర్ ఘుర్దే, సంఘటనా కార్యదర్శి అశోక్ మిశ్రా, కార్యవర్గ సభ్యురాలు సుష్మిత పటేల్, తదితరులు ఉన్నారు.

రెస్క్యూ సిబ్బంది సేవలు అభినందనీయం

- శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి



సర్టిఫికెట్లు అందజేస్తున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, జూన్ 25: పని స్థలాల విస్తరణలో, అత్యవసర సమయాల్లో రెస్క్యూ సిబ్బంది సేవలు అభినందనీయమని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. జీఎం(రెస్క్యూ) ఎస్. వెంకటేశ్వర్లు ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా ఆయనను బంగ్లాస్ ఏరియాలోని ఎల్లందు గెస్ట్‌హౌస్‌లో మంగళవారం ఘనంగా సన్మానించారు. సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఓసీపీలో ఎండ, నీడ అనకుండా రెస్క్యూ సిబ్బంది తమ సేవలు అందించారని కొనియాడారు. వారి సేవలకు గుర్తుగా ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ఓ టు జీఎం వి. పురుషోత్తమ రెడ్డి, ఇందారం, శ్రీరాంపూర్ ఓసీపీల పీవోలు ఎం. శ్రీనివాస్, టి. శ్రీనివాస్, ఏజీఎం(ఫైనాన్స్) మురళీధర్, ఏరియా ఇంజనీర్ చంద్ర శేఖర్ రెడ్డి, ఏజెంట్లు ఏవీ రెడ్డి, రాముడు, డీజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, ఇతర అధికారులు, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.

● గైర్హాజరీ కార్మికులకు కౌన్సెలింగ్

శ్రీరాంపూర్, జూన్ 25:. ఆర్కే- 5, ఆర్కే- 6, శ్రీరాంపూర్ సీహెచ్‌పీలకు చెందిన గైర్హాజరీ కార్మికులకు మంగళవారం జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం బి సంజీవరెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2021 నుంచి 2023 సంవత్సరాల మధ్య ఒక్క మస్టర్ కూడా చేయని ఉద్యోగులుండడం బాధాకరమన్నారు. ఈ విషయంలో కుటుంబ సభ్యులు సైతం సహకారం అందించి ఉద్యోగులు విధులకు హాజరయ్యేలా చూడాలని కోరారు. పరిస్థితులను అవగాహన చేసుకొని ఇప్పటికైనా ప్రతి నెల కనీసం 20 మస్టర్లు చేయాలని సూచించారు. లేనిపక్షంలో ఉద్యోగాలను కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. 139 మంది కార్మికులు కౌన్సెలింగ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం వి. పురుషోత్తమ రెడ్డి, ఆర్కె 5, 6 గనుల ఏజెంట్ ఎ.వి.రెడ్డి, డీజీఎం(పర్సనల్) పి. అరవిందరావు, డీజీఎం(ఐఈడీ) చిరంజీవులు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, డిప్యూటీ సీఎంఓ డాక్టర్ పి. రమేష్‌బాబు, డివైపీఎం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు బావుల వేలంపై ద్వంద్వ వైఖరి



మాట్లాడుతున్న మిర్యాల రాజిరెడ్డి

మందమర్రిటౌన్, జూన్ 25 : బొగ్గు బావుల వేలం పాటల విషయంలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని టీబీజీకేఎస్ రాష్ట్ర కన్వీనర్ మిర్యాల రాజిరెడ్డి అన్నారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ముందు మాయమాటలు చెప్పిన పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అను సరిస్తున్న విధానాలు ఏంటని ఆయన ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా ప్రైవేటు వ్యక్తులకు లాభం చేకూర్చే పనిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తుంటే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి వంత పాడేలా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కొయ్యగూడెం, సత్తుపల్లి, కేకే 6, శ్రావణపల్లి గనులను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్‌గా నియామకమైన రాజిరెడ్డిని నాయకులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో మేడిపల్లి సంపత్, ఓ.రాజశేఖర్, జె.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


హక్కుల కోసం ఉద్యమించాలి

శ్రీరాంపూర్, జూన్ 25 సింగరేణిలో పనిచేస్తున్న మైనింగ్ సిబ్బంది హక్కుల కోసం ఉద్యమించాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు కె వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా కోరారు. సీసీసీలోని నర్సయ్యభవన్‌లో శ్రీరాంపూర్ ఏరియా మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బదావత్ బాలకృష్ణ, ఏరియా కార్యదర్శిగా మారేపల్లి బాబు, సహాయ కార్యదర్శిగా ఉప్పరి చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శిగా రాజశేఖర్, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డోంగరి రోమాజి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గౌసొద్దీన్, పవన్ కుమార్, రమేశ్ ఎన్నికయ్యారు.

రెండు భాషల్లోనూ పరీక్షలు నిర్వహించాలి

శ్రీరాంపూర్, జూన్ 25: సింగరేణిలో నిర్వహించే అన్ని అంతర్గత నియామకాల్లో పరీక్షలను తెలుగు, ఇంగ్లీష భాషల్లో నిర్వహించాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సింగరేణి యాజమాన్యానికి లేఖ రాశారు. పాత తరం వారు తెలుగులో పరీక్షలు రాయగలిగినా, కొత్త తరం వారు ఇంగ్లిష మీడియం చదివినందున ఇబ్బంది కలుగుతోందని చెప్పారు. పరీక్ష పత్రాన్ని అభ్యర్థులకే ఇవ్వాలని, ఓఎంఆర్ పత్రాలను ఆన్‌లైన్‌లో ఉంచాలని కోరారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
తారకరామ 70 - కాచిగూడ (తెలుగు 3D)
శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (3D తెలుగు)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మల్లిఖార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తెలుగు 2D
తెలుగు 3D
హిందీ 3D
GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



వరంగల్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఖమ్మం మహబూబ్‌నగర్ మెదక్ కరీంనగర్ నల్గొండ రంగారెడ్డి రాయచూర్

ఆర్టీసీ బస్సు, బొలెరో వాహనం ఢీ

- ఇద్దరు మృతి - బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలకు స్వల్పగాయాలు



ధర్మారం మండలం మల్లాపూర్ వద్ద ఢీకొన్న బొలెరో, ఆర్టీసీ బస్సు

ధర్మారం, జూన్ 25: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ వద్ద రాష్ట్ర రహదారిపై మంగళవారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్సు, బొలెరో వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బొలెరో వాహనం డ్రైవర్ అన్వర్ పాషా(25), మరొక వ్యక్తి అబ్దుల్(55) అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల డిపోకు చెందిన ఏపీ29జెడ్ 2622 ఆర్టీసీ బస్సు మంచిర్యాల నుంచి కరీంనగర్‌కు వెళ్లుండగా, ఏపీ 28టిఎ8726 బొలెరో వాహనం ఎదురుగా వస్తూ ధర్మారం మండలం మల్లాపూర్ వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొన్నది. ఈ ప్రమాదంలో బొలెరో వాహన డ్రైవర్ అన్వర్(25), అబ్దుల్(55) అనే ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. వాహన డ్రైవర్‌ది హైదరాబాద్ పరిధి ముషీరాబాద్‌లోని ఇందిరానగర్‌కు చెందిన వ్యక్తి. అబ్దుల్ గోదావరిఖనిలోని లక్ష్మీనగర్‌కు చెందిన వ్యక్తి అని గుర్తించారు. బొలెరో వాహనంలో ఇద్దరి మృతదేహాలు ఇరుక్కుని ఉండడంతో గ్యాస్ కట్టర్‌లతో కట్ చేసి బయటకు తీయాల్సి వచ్చింది. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఉమాదేవి, ఆగవ్వ అనే మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పెద్దపల్లి సీఐ కృష్ణ, ఎస్సై సత్యనారాయణ చేరుకుని ఘటన వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం కరీంనగర్ తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

గోడ కూలి ముగ్గురు కూలీలకు గాయాలు

మంచిర్యాల అర్బన్, జూన్ 25: మంచిర్యాల పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ సమీపంలో గల తెలంగాణ లిక్కర్ మార్ట్ పక్కన నిర్మిస్తున్న భవనానికి సంబంధించిన ప్రహారి కూలి ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. లక్ష్మీనారాయణ అనే వ్యక్తికి సంబంధించిన భవన నిర్మాణ పనులు జరుగుతుండగా పట్టణానికి చెందిన అర్కెల్లి గంగ రాజు, సీసీసీకి చెందిన రాములు, శ్రీరాంపూర్ చెందిన పసుల మల్లయ్య పనులు చేస్తున్నారు. రోజూ లాగానే మంగళవారం పనులు చేస్తుండగా పక్కనే ఉన్న గోడ కూలి మీద పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పట్టణ సీఐ బన్సీలాల్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రమాదంపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

కొనసాగుతున్న పాలిసెట్ కౌన్సెలింగ్

బెల్లంపల్లి, జూన్ 25: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ కౌన్సెలింగ్ కొనసాగుతుంది. నాలుగో రోజు మంగళవారం 168 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరైనట్లు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ సమీక్ష

చెన్నూరు, జూన్ 25: పట్టణంలో మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకి వచ్చిన ఓట్లపై సమీక్షించారు. రఘునాథ్ మాట్లాడుతూ చెన్నూరు పట్టణంలో బీజేపీకి అత్యధిక ఓట్లు రావడం సంతోషకరంగా ఉందన్నారు. నాయకులు, కార్యకర్తల వల్లనే ఇది సాధ్యమైందన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరులో బీజేపీ గెలుపు ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో జాడి తిరుపతి, వెంకటేశ్వర్‌గౌడ్, అశోక్, రజనీష్‌జైన్, వెంకటకృష్ణ, వెంకన్న, చారి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

మంచిర్యాల అర్బన్, జూన్ 25: పట్టణంలోని వైభవ్ జ్యువెలర్స్ యజమాని గ్రంది మనోజ్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయ న సతీమణి రత్నకుమారి మంగళవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో మం చిర్యాల బ్రాంచ్ మేనేజర్ వినయ్‌కుమార్, సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో మధుసుధన్ రెడ్డి, కె.సత్యపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చుంచు శంకరయ్య, పాలొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వాంకిడి, జూన్ 25: మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని నవేగూడ, ఘట్‌జనగాం, తేజిగూడ, తేజపూర్ గ్రామాల్లో పల్లె పల్లెనా డీవైఎఫ్ఐ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిభాపూలే స్టడీ సర్కిల్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, నవేగూడ గ్రామానికి వంతెన నిర్మించాలని, మురికి కాలువలు, సీసీ రోడ్లు నిర్మించాలని, తేజిగూడ ప్రధాన రహదారి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్, నిఖిల్, శ్రీకాంత్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులను ఆదుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్, జూన్ 25: గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసీ రైతు సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జాలీంషా కోరారు. మంగళవారం వ్యవసాయ అధికారులు, రైతు అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. జన్కాపూర్‌లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో మెట్ట భూములు ఎక్కువ శాతం ఉండడం వల్ల నీటి వనతిలేక వర్షాలపై ఆధార పడి వ్యవసాయం చేస్తూ జీవిస్తారన్నారు. ప్రభుత్వం గిరిజన రైతులను ఆదుకోవాలని కోరారు.

రేపు వార సంత వేలం

వాంకిడి, జూన్ 25: వాంకిడి మండల కేంద్రంలోని వార సంతకు గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.500 వేల డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు ఈ వారసంత వేలంలో పాల్గొనాలన్నారు.

28న మండల సర్వ సభ్య సమావేశం

ఆసిఫాబాద్ రూరల్, జూన్ 25: ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

'ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి'

ఆసిఫాబాద్, జూన్ 25: జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు డీవైఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో చాలా ఆసుపత్రులు నిబంధనలు పాటించడం లేదని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్, దినకర్, నిఖిల్, శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 25: జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ గణేశ్ మందిర్‌లో మంగళవారం అంగరిక చతుర్థిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఒజ్జల శిరీష్ శర్మ, సూర్యనారాయణ శర్మ, శ్రీనివాస్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జైనూర్, జూన్ 25: మండలంలోని జంగాంలో ఇటివల మహ్మద్ హిజాయిత్ అలి అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఆత్రం సుగుణ మంగళవారం పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్, అయ్యుబ్ ఖాన్, పెందుర్ అర్జున్, సయ్యద్ సజ్జద్ అలి, సయ్యద్ మూసా తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే ధర్నా చేయడం సిగ్గు చేటు'

కాగజ్‌నగర్, జూన్ 25: సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు అందవెల్లి బ్రిడ్జి వద్ద ధర్నా చేయటం సిగ్గుచేటని పలువురు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంగళవారం అందవెల్లి బ్రిడ్జిని సందర్శించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కోనప్పపై ఆరోపణలు చేయటం దారుణమన్నారు. ఎమ్మెల్యే ఇలాంటివి మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో ప్రసాద్, నాగేందర్ తదిదరులు పాల్గొన్నారు.

FAMILY ENTERTAINMENT నేడే చూడండి



పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00am
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30am
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
PARAM JYOTHI FILMS 9848028739

SWEET WONDERFUL LOVE STORY నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మహాలక్ష్మీ 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.45,7.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,6.05
SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

BLOCKBUSTER SUPERHIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,6.15
RUSHIKESHWAR FILM DISTRIBUTOR 9849076540

వాహన పత్రాలు కలిగి ఉండాలి


వాహనదారులతో మాట్లాడుతున్న సీఐ

శ్రీరాంపూర్, జూన్ 25: ఆటో డ్రైవర్లు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సీఐ మోహన్ అన్నారు. శ్రీరాంపూర్ స్టేషన్ పరిధిలోని ఆటోల యజమానులు, డ్రైవర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, డ్రైవర్ లైసెన్స్ ఉండాలన్నారు. మద్యం తాగి ఆటోలు నడపవద్దని, అధిక స్పీడుతో వెళ్లవద్దని, స్కూలు పిల్లలు, ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యానికి చేర్చాలన్నారు. డ్రైవర్ పక్క సీట్లో ప్రయాణికులను కూర్చోబెట్టవద్దన్నారు. అలా చేస్తే ఆటోలు సీజ్ చేసేలా ఆర్‌టీవోకు సిఫారసు చేస్తామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎస్‌ఐ సంతోష్, సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

చెన్నూరు పట్టణంలో దొంగతనం

చెన్నూరు, జూన్ 25 : పట్టణంలోని పద్మనగర్ కాలనీలోని అడేటి సాయికిరణ్ ఇంట్లో చోరీ జరిగింది. సాయికిరణ్ తల్లి లక్ష్మీ ఆరోగ్యం బాగా లేకపోవడంతో సోమవారం మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అనంతరం రాత్రి ఇంటికి వచ్చి ముందు వేసిన తాళం తీస్తే రాకపోవడంతో వెనుక వైపు వెళ్లి చూడగా తలుపు తెరిచి ఉంది. లోపలికి వెళ్లి చూడగా బీరువా పగులగొట్టి బంగారం, వెండి నగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 4 తులాల బంగారం, 40 తులాల వెండి ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవీందర్ పేర్కొన్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో పరిసరాలను పరిశీలిం చినట్లు సీఐ తెలిపారు.

ఫారెస్టు బీట్ అధికారిపై ఫిర్యాదు

చెన్నూరు, జూన్ 25: చెన్నూరు ఫారెస్టు బీట్ అధికారి రవిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఫారెస్టు డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేశారు. వంట చెరుకుల కోసం అడవికి వెళ్లిన రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. రైతుల వద్ద గొడ్డళ్లను లాక్కుని ఒక్కో రైతు రూ.2 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అతనిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు సుశీల్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఎరువుల పట్టివేత

చెన్నూరు, జూన్ 25: చెన్నూరు నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 60 బస్తాల కాంప్లెక్స్ ఎరువులను మంగళవారం పట్టణంలోని పెట్రోలు బంకు వద్ద పట్టుకున్నట్లు ఏవో శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చెన్నూరు నుంచి ఎరువులు తరలిస్తున్నారనే సమాచారం మేరకు పెట్రోలు బంకు వద్ద అనుమానస్పదంగా కనిపించిన బొలేరో వాహనంలో తనిఖీ చేయగా ఎరువులు లభించాయన్నారు. వీటి విలువ సుమారు రూ.72 వేలు ఉంటుందని తెలిపారు. ఎరువులను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

చెరువును పరిశీలించిన ఆర్డీవో

బెల్లంపల్లి(తాండూర్), జూన్ 25: తాండూర్ మండలంలోని రాంపూర్ చెరువు (కత్తెర్ల చెరువు) శిఖం భూమి కబ్జాకు గురైందని రైతులు ఫిర్యాదు చేయగా మంగళవారం ఆర్డీవో హరికృష్ణ చెరువును పరిశీలించారు. చెరువు ఎఫ్‌టీఎల్ సరిహద్దు గుర్తించాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్, ఎంపీడీవో, సర్వేయర్, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

వర్షాలు కురవాలని పూజలు

కన్నెపల్లి, జూన్ 25: వర్షాలు కురవాలని మండల కేంద్రంలోని ప్రజలు మంగళవారం భీమన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బిందెల్లో నీటిని తీసుకువచ్చి జలాభిషేకం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు.

సిరులు కురిపిస్తున్న 'పట్టు'



- చెన్నూరు మండలంలో విస్తృతంగా పట్టుగూళ్ల పెంపకం
- 800 కుటుంబాలకు జీవనోపాధి
- కేంద్ర ప్రభుత్వం చేయూత


ఏరుమద్ది చెట్ల కొమ్మలపై పురుగులు

చెన్నూరు, జూన్ 25: చెన్నూరు మండల రైతులకు దసరి పట్టు పరిశ్రమ వరంగా మారింది. దాదాపు 800 మంది రైతులు పట్టుగూళ్ల పెంపకంలో ఉపాధి పొందుతున్నారు. ఐదు నెలల కాలంలోనే పంట చేతికి వస్తుండడంతో రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు.

ఆరు దశాబ్దాలుగా

ఈ ప్రాంత రైతులు 60 సంవత్సరాలుగా పట్టుగూళ్లను పెంచుతున్నారు. ప్రస్తుతం 80 హెక్టార్లలో పట్టు గూళ్లు పెంచుతున్నారు. ఒక పంట కాలంలో దాదాపు కోటి పత్తి గూళ్లను ఉత్పత్తి చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తున్నారు. ఈ పంట పండించే వారిలో 80 శాతం గిరిజన రైతులున్నారు. ఉమ్మడి జిల్లాలోని చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి, నెన్నెల, కౌటాల, బెజ్జూరు, ఉట్నూరు, ఖానాపూర్ మండలాల్లో పట్టు గూళ్ల పెంపకం జోరుగా సాగుతోంది. పట్టుగూళ్లను రిజర్వు ఫారెస్టులోని ఏరుమద్ది, నల్లమద్ది, తెల్లమద్ది చెట్లపై పెంచుతారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో రైతులు మల్బరీ తోటల్లో కూడా పెంచుతున్నారు. పట్టు పరిశ్రమ శాఖ రైతులకు 50 శాతం సబ్సిడీ కింద పట్టు పురుగుల గుడ్లను పంపిణీ చేస్తోంది. రైతులు గుడ్లను వెదురు బుట్టల్లో పోసి మద్ది ఆకులు కప్పుతారు. గుడ్ల నుంచి చిన్న చిన్న పురుగులు వచ్చి ఆకులు తింటూ పెరుగుతాయి. ఈ పురుగులు పెరిగాక వాటిని మద్ది చెట్ల కొమ్మలపైకి ఎక్కిస్తారు. ఈ పురుగులు చెట్లపై ఉన్న ఆకుల్ని తింటూ పెరిగి పెద్దగా అవుతాయి.

అనంతరం పురుగుల ఒక చెట్టు కాడను ఆధారంగా చేసుకుని తన నోటి నుంచి ఒక రకమైన పదార్థాన్ని విడుదల చేస్తూ గూడు కట్టుకుంటాయి. ఇలా తయారైన గూళ్లను రైతులు సేకరిస్తారు. ఈ ప్రక్రియ జూన్ నుంచి డిసెంబర్ చివరి వారం వరకు మూడు పంటల్లో గూళ్లు వస్తాయి. మొదటి పంట 30 నుంచి 35 రోజులు, రెండో పంట 45 రోజులకు మూడో పంట 65 రోజులకు వస్తుంది. ఇలా తయారైన గూళ్లను హాట్ ఎయిర్ డ్రయర్ యంత్రం ద్వారా వేడి చేస్తే లోపల ఉన్న పురుగు చనిపోతుంది. అనంతరం పట్టు గూళ్లను ఎండబెట్టి శుభ్రపర్చి విక్రయిస్తారు. ఛత్తీస్‌గఢ్, మహా రాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, ఒడిశా రాష్ట్రల నుంచి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా పట్టు గూళ్లను రూ.1500 నుంచి 1700 వరకు చెల్లించి కొనుగోలు చేస్తారు. ఒక సీజన్‌లో రూ.2 వేల పెట్టుబడితో రూ.30 వేల వరకు సంపాదిస్తారు.

బేసిక్ సీడ్ మల్టిఫికేషన్ కేంద్రం

చెన్నూరు మండలంలోని లంబాడిపల్లిలో పట్టు పురు గుల బేసిక్ సీడ్ మల్టీఫికేషన్ కేంద్రం ఉంది. ఇక్కడ నుంచి నాణ్యమైన గుడ్లను ఉత్పత్తి చేసి రైతులకు పంపిణీ చేస్తారు. పట్టు గూళ్ల పెంపకం కోసం సెంట్రల్ స్టేట్ ప్రోగ్రాం క్వాలిటిక్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఏరుమద్ది, నల్లమద్ది, మల్బరీ తోటలను పెంచేందుకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుంది. రైతులకు మహిళ కిసాన్ స్వశక్తీకరణ పరియోజన పథకం కింద చెట్లు, స్ప్రేయర్స్‌ను పంపిణీ చేస్తున్నారు. పట్టుగూళ్ల పెంపకం రైతులకు జనతా ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించారు.

కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు

కేంద్ర ప్రభుత్వం పట్టు పరిశ్రమను ప్రోత్సహించడంలో భాగంగా రైతులకు సబ్సిడీలు అందిస్తుంది. ముఖ్యంగా పట్టు పురుగులు పెంచేందుకు నిర్మించే షెడ్డుకు, షెడ్డు లోపల నిర్మించే సెల్పులకు, అదే విధంగా మందులు, పట్టుగూళ్లను రైతులకు సబ్సిడీపై అందిస్తుంది. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇతర రూపాల్లో అధికంగా సహాయం చేయడంతో పాటు పట్టు పరిశ్రమ రంగం వైపు రైతులు అడుగులు వేస్తున్నారు.

మల్బరీ సాగు..

మల్బరీ సాగు కోసం ప్రభుత్వం రాయితీలు అంది స్తోంది. ఎకరానికి 5,500 మొక్కలు అవసరం అవుతుండగా మల్బరీ విత్తన కేంద్రంలో రూ.2కు ఒక మొక్క చొప్పున లభిస్తాయి. మొక్కలు నాటిన మూడు నెలల్లో తోట కోతకు వస్తుంది. ఆ తర్వాత మల్బరీ పురుగులు పెంచితే నెల వ్యవధిలోనే పంట చేతికి వస్తుంది. ప్రతి పంటకు దాదాపు రూ.35 వేల నుంచి రూ. 40 వేల ఆదాయం వస్తుంది. పట్టు పురుగుల పెంపకం తేలికైందని, కుటుంబమంతా కలిసి చేసుకుంటే మంచి ఆదాయం వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. మల్బరీ తోట సాగు చేసి ఆకులు కోత దశకు చేరుకోగా పట్టు పురుగులకు సంబంధించిన గుడ్లను ఇతర ప్రాంతాల నుంచి అధికారుల ద్వారా తెప్పించుకుంటారు. పట్టుగూళ్లను విక్రయించడానికి హైదరాబాద్‌లోని తిరుమలగిరి, జనగామలో కేంద్రాలున్నాయి. పట్టు సాగు రైతులకు సిరులు కురిపిస్తుంది.

పట్టుగూళ్ల పెంపకంతో ఆదాయం :
రాథోడ్ పార్వతి, పట్టుపరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు



పట్టు పురుగుల పెంపకం ద్వారా రైతులు ఆదాయం పొందవచ్చు. మల్బరీ తోటలను సాగు చేసి పట్టు పురుగుల పెంపకం చేపట్ట వచ్చు. జిల్లాలో ఈ సారి 150 ఎకరాల్లో మల్బరీ సాగు లక్ష్యంగా నిర్దేశించాం. రైతులను ఎంపిక చేసి మల్బరీ సాగు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా ఎదగాలి.

ఘనంగా సంకట హర చతుర్థి



నస్పూర్, జూన్ 25: హౌసింగ్ బోర్డు కాలనీలోని లక్ష్మి గణపతి దేవాలయంలో సంకట హర చతుర్థి సందర్భంగా పూజలు, హోమం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు గంగారపు వంశీ కృష్ణ శర్మ, రాంమూర్తి శర్మల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేశారు. స్వామికి విశేష మహా మధురాభిషేకం నిర్వహించారు. ఆలయ 14వ వార్షికోత్సవం నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతిరావు తెలిపారు.

రైతు భరోసాపై వీడియో కాన్ఫరెన్స్

చెన్నూరు, జూన్ 25 : మండలంలోని కిష్టంపేట గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం రైతు భరోసా పథకంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యవసాయ అధికారులు, రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు భరోసా విధి విధానాలను తెలియజేశారు. ఏడీఏ రాజేశం, ఏవోలు శ్రీనివాస్, మహేందర్, మార్క్ గ్లాడ్‌స్టన్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

డీసెట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏసీసీ, జూన్ 25 : డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్‌ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో 2024-26 ప్రవేశాలకు డీసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఈనెల 30లోగా సమర్పించాలని డీఈవో యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, తత్సమాన పరీక్షలో 50 శాతం మార్కులు వచ్చిన జనరల్ అభ్యర్థులు, ఎస్సీ, ఎస్టీ దివ్యాంగులు 45 శాతం మార్కులు వచ్చిన వారు అర్హులన్నారు. సెప్టెంబరు 1 నాటికి 17 ఏండ్లు నిండి ఉండాలని, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మాధ్యమాల్లో రాత పరీక్ష జూలై 10న నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు https://dset.cdse.telagana.gov.in వెబ్‌సైట్‌లో సందర్శించాలన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

జన్నారం, జూన్ 25 : జన్నారం మండలంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జంగం సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా పుస్తకాలు, ట్రావెలింగ్ అని ఎక్స్‌ట్రా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని కోరారు.

పిల్లల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

- రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

ఆసిఫాబాద్, జూన్ 25: రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, మహిళలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. హైదరాబాద్ నుంచి మంగళవారం శాఖ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సంబంధిత అధికారులతో అంగన్‌వాడీలలో ప్రాథమిక విద్య, అంగన్‌వాడీ టీచర్ల శిక్షణ, పిల్లల బరువు వ్యత్యాసం, ట్రాన్స్‌జెండర్లకు ధృవపత్రాల జారీ,పిల్లల దత్తత, వయోవృద్ధుల పోషణలు, పిల్లల నిర్లక్ష్యం- తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా పిల్లలు, మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. పిల్లల ఆరోగ్య స్థితిగతులు, ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. గర్భిణులు, బాలింతలకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. వయోవృద్ధుల పోషణలో వారి పిల్లలు నిర్లక్ష్యం వహించినట్లయితే వారిపై ఉన్న ఆస్తిని తిరిగి తల్లితండ్రుల పేరిట బదలాయింపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పిల్లల ఆరోగ్య స్థితిగతులు, ఎదుగుదల అంశాలను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. పోషకాహార లోపం అధికంగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించామని, అలాంటి వారికి బాలామృతం, పోషకాహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు వసతి కల్పన, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు, మూత్రశాలల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

ఆసిఫాబాద్, జూన్ 25: బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీసు అధికారులు చూడాలని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం భరోసా సెంటర్ సిబ్బంది ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు, మహిళలపై లైంగిక నేరాలను అదుపు చేయడానికి, లైంగిక నేరం జరిగిన బాలికలకు, మహిళలకు సహకారం అందించడానికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. భరోసా సెంటర్లలో పోలీసు సేవలు, కౌన్సెలింగ్, వైద్య, న్యాయ సేవలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారుతో మాట్లాడి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్సై ఓబులమ్మ, లీగల్ అడ్వైజర్ శైలజ, సిబ్బంది రజిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడే అవకాశం


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ శ్రీనివాస్

కాగజ్‌నగర్, జూన్ 25: అత్యవసరమున్న రోగికి సకాలంలో రక్తం అందితే ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక రాజస్థాన్ భవన్‌లో మంగళవారం మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ఎలాంటి ఇబ్బం దులు రావాలన్నారు. రక్తదానం మహాదానమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న మార్వడి యువమంచ్ సభ్యులను అభినందించారు.. కార్యక్రమంలో మార్వాడి యువమంచ్ అధ్యక్షుడు అరుణ్ లోయా, సెక్రటరీ అభిషేక్, ట్రేజరర్ శుభం లోయా, మురళి జవార్, రిషబ్‌రైన్ కపిల్, సోని, ఆశోక్ లోయా, భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ శివగౌడ్, రమేష్ బజాజ్, ఆశోక్ లోయా, సురేష్ లోయా పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ నవోదయకు ప్రథమ స్థానం



ప్రిన్సిపాల్‌కు మెమోంటోను అందజేస్తున్న జ్ఞానేశ్‌కుమార్

కాగజ్‌నగర్, జూన్ 25: దక్షిణాదిలోని 77 నవోదయాల్లో 88.89 సగటు మార్కులతో మొదటి స్థానంలో కాగజ్‌నగర్ విద్యాలయం నిలిచినట్లు ప్రిన్సిపాల్ చక్రపాణి తెలిపారు. తిరుపతిలో నిర్వహిస్తున్న నవోదయ వేడుకల్లో మంగళవారం నవోదయ విద్యాలయ సమితి సంయుక్త సంచాలకులు జ్ఞానేశ్‌కుమార్ ఈ విషయాన్ని ప్రకటించినట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన చేతుల మీదుగా మెమోంటో అందుకున్నట్లు పిన్సిపాల్ తెలిపారు.

ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా అంగన్‌వాడీలు

వాంకిడి, జూన్ 25: చిన్నారుకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అంగన్‌వాడీలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా తీర్చిదిద్దుతుందని సీడీపీవో రేబికా అన్నారు. మండలంలోని బంబార గ్రామ రైతు వేదికలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ 20024 అంశాలపై నిర్వహిస్తున్న శిక్షణలో ఆమె పాల్గొని మాట్లాడారు. పిల్లల శారీరక సామాజిక భావోద్వేగాభివృద్ధి జరగాలంటే స్వేచ్ఛ యువత వాతావరణంలో ఆటపాటల ద్వారా విద్యనభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళావతి, భారతికుమారి, ఎండీ తౌఫిక్, పోషన్ అభియాన్ సమన్వయకర్త, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉసురు తీసిన ఊయల


అంజన్న(ఫైల్)

చింతలమానేపల్లి, జూన్ 25: చింతలమానేపల్లి మండలంలోని దిందా గ్రామానికి చెందిన డగే నారాయణ-కాంత దంపతుల కుమారుడు అంజన్న(11) ఊయల మెడకు బిగియడంతో ఊపిరి ఆడక మృతి చెందాడు. అంజన్న మంగళవారం ఇంటి ఎదుట పాత చీరతో ఊయల కట్టుకుని ఆడుకున్నాడు. అంజన్న ఊయల ఊగుతుండగా చీర ఒక్కసారిగా మెడకు బిగుసుకు పోయింది. ఇంట్లోనే ఉన్న తల్లి గమనించి కేకలువేయడంతో స్థానికులు బాలుడిని కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే అంజన్న ఊపిరాడక మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేష్ తెలిపాడు.

యువత వ్యసనాల బారిన పడొద్దు

ఆసిఫాబాద్ రూరల్, జూన్ 25: యువత వ్యసనాల బారిన పడొద్దని సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కె యువరాజ అన్నారు. జిల్లా కేంద్రలోని జడ్పీఎస్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఈ నెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆడ పిల్లలు అన్ని సమయాల్లోనూ ధైర్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ అశోక్, హెచ్ఎం భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం

ఆసిఫాబాద్ రూరల్/వాంకిడి జూన్ 25: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు బస్ సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు డీఎం విశ్వనాథ్ తెలిపారు. ఆసిఫాబాద్ నుంచి కనగర్గాం మీదుగా మంగళవారం నందుపాకు బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించనున్నా మని తెలిపారు. ప్రజలు ప్రైవేటు వాహనాలలో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించా లని కోరారు. ఆర్టీసీ బస్సులను ఆదరిస్తేనే గ్రామీణ ప్రాంతాలకు ఇబ్బందులు ఉండవని చెప్పారు. పాఠశాలలు, కళాశాలలకు వచ్చే విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం బస్సు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'రైతు భరోసా' పై అభిప్రాయ సేకరణ

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 25: రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా పథకంపై అభిప్రాయ సేకరణ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంను వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా రైతు వేదికలో రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. జన్కాపూర్‌రైతు వేదికలో హాజరైన రైతులు కూడా వారి అభిప్రాయాలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, ఏడీఏ మిలింద్‌కుమార్, ప్రసాద్, ఏఓలు ఖాదర్‌హుస్సేన్,తిరుమలేశ్వర్, ఏఈఓలు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): సిర్పూర్(టి) మండల కేంద్రలోని రైతు వేదికలో మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖాధికారులు, శాస్త్రవేత్తలు వీడయో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు రైతు బంధు, తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ మనోహర్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులు సాగు చేసే పంటలు, తదితర వాటిని వివరించారు. వ్యవసాయాధికారులు మదులత, రామకృష్ణ, ఏఈఓ కవిత, శోభ, నేహాతబసుం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

సిర్పూర్(టి), జూన్ 25: కాంగ్రెస్ ప్రభుత్వం ఇటిక్యాల పహాడ్ గ్రామస్థులకు అండగా ఉంటుందని నియోజక వర్గ నాయకుడు రావి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఇటిక్యాలపహాడ్ గ్రామంలో రైతులో సమావేశం ఏర్పాటు చేశారు. పోటు రైతులకు పట్టాలు వచ్చేలా చూస్తామన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఆయన వెంట ఎంపీపీ సత్యనారాయణ, నాయకులు తిరుపతి, అఖిల్, మోహిజ్ అలీ, తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జైనూర్, జూన్ 25: వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీఎంహెచ్‌వో మనోహర సూచించారు. మండలంలోని ఉషేగాం పీహెచసీని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. ఆదేవిధంగా ఆసుపత్రిలోని రికార్డులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాజు, సూపర్ వైజర్ రమేశ్ పాల్గొన్నారు.

సీపీఎం పోరాటాల వల్లే స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

కాగజ్‌నగర్, జూన్ 25: సీపీఎం పోరాటాల వల్లే స్పీడ్ బ్రేకర్లు కాగజ్‌నగర్‌లోఏర్పాటు చేసినట్టు సీపీఎం సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ముంజం ఆనంద్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తరుచూ ప్రమాదాలు జరుగుతున్న విషయంలో సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేసిందని చెప్పారు. దీంతో మున్సిపల్ అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారని తెలిపారు.

నర్సరీ పరిశీలన

ఆసిఫాబాద్, జూన్ 25: జిల్లా కేంద్రంలో గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న నర్సరీని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మంగళవారం సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. మొక్కలు ఎండిపోకుండా, వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్వరలో ప్రభుత్వం చేపట్టే వజ్రోత్సవ వనమహోత్స కార్యక్రమానికి అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిదులను ఆదేశించారు. విత్తనాలు పెట్టినప్పుడు తప్పని సరిగా నీళ్లు చల్లాలని, కలుపులను మొదట్లోనే గుర్తించి తొలగించాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. ఆయన వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, డీఎల్‌పీవో ఒమర్ హుస్సేన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

కొబ్బరి సాగుతో లాభాలు


కొబ్బరి మొక్కలను పంపిణీ చేస్తున్న సీడీబీ డిప్యూటీ డైరెక్టర్

పెంచికలపేట, జూన్ 25: సమగ్ర యజమాన్య పద్ధతుల ద్వారా కొబ్బరి అధిక దిగుబడి సాధించవచ్చని కొబ్బరి అభివృద్ధి సంస్థ డైరెక్టర్ శ్రీ కుమారవేల్ అన్నారు. మంగళవారంమండల కేంద్రంలోని రైతు వేదికలో ఐటీడీఏ, కొబ్బరి అభివృద్ధిబోర్డు ఆధ్వర్యంలో శాస్త్రీయ కొబ్బరి సాగుపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలతో పాటు కొబ్బరి సాగుచేయాలన్నారు. కొబ్బరి సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఆసక్తి గల రైతులు సీడీపీ అందించే పథకాలను రాయితీలు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. సాగు విధానం, అంతర కృషి, అంతర పంటలు, నీటి, ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ గురించిరైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ మురలీ, డాక్టర్ గాయత్రి, ఏడీఏ రాజుల నాయుడులు మాట్లాడుతూ పామాయిల్ సాగు చేస్తున్న ప్రాంతాలలో కొబ్బరి సాగు చేసుకోవచ్చని రైతులకు తెలిపారు. అనంతరం రైతులకు కొబ్బరి మొక్క నాటే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు.హాజరైన ప్రతి ఒక్క రైతుకి అయిదు కొబ్బరి మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీహెచ్‌ఓ సందీప్‌కుమార్, ఉద్యానవన శాఖఅధికారి శాంతిప్రియ, సుదీర్‌కుమార్, ఎంపీటీసీ రాజన్న తదితరులు పాల్గొన్నారు.





- పంటలకు ధర ఖరారు చేసిన కేంద్రం
- వరికి రూ. 117, పత్తికి రూ. 501
- ఎమ్మెస్పీపై పెదవి విరుస్తున్న రైతులు
- గతేడాదితో పోలిస్తే తగ్గిన మద్దతు ధర

మద్దతు ధర పెంచాలి
లగిశెట్టి రాజమౌళి, గుడిపేట రైతు



వరి, పత్తి పంటలకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు ఏ మూల కు సరిపోవు. పంట సాగు చేసింది మొదలు కొనుగోలు కేంద్రాలకు తరలించే వరకు కూలీ లు, ఇతర ఖర్చులు ఉంటాయి. అవన్నీ పోను మిగిలేది ఏమీ ఉండదు. పైగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగితే నిలువునా మునిగిపోవడమే. ప్రభుత్వం పత్తికి రూ.8500, వరికి రూ.3000 వేలు మద్దతు ధర చెల్లించాలి.

మద్దతు అంతంతే

మంచిర్యాల, జూన్ 25 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన రైతులకు కనీస మద్దతు ధర చెల్లించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వానాకాలం సాగు కోసం వివిధ రకాల పంటలకు మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. అయితే పెరిగిన సాగు వ్యయంతో పోల్చితే ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్‌పీ (మిని మమ్ సపోర్ట్ ప్రైస్) ఏ మాత్రం సరిపోదనే అభిప్రాయాలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. యేటా సాగు ఖర్చులు పెరుగుతున్నా, ప్రభుత్వం అందుకు అనుగుణంగా కనీస మద్దతు ధర చెల్లించడం లేదు. దీంతో రైతులు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు.

కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు

ఈ ఏడాది వివిధ రకాల పంటలకు కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరలు ఇలా ఉన్నాయి.

- వరికి రూ.2300, పత్తికి రూ.7521 ప్రకటించింది. గతేడాది వరికి రూ.143, పత్తికి రూ.540 ఉండగా, ఈ యేడు వరికి రూ. 117, పత్తికి రూ.501 మాత్రమే మద్దతు ధరలు ఉన్నాయి. దాదాపు రూ. 30 మేర ధరలు తగ్గాయి.
- కందికి గత ఏడాది రూ.400, నువ్వులకు రూ.805, పెసర రూ.803, మొక్కజొన్నకు రూ.128 మద్దతు ధర పెంచగా, ఈ ఏడాది కందికి రూ. 550, నువ్వులకు రూ.632, పెసర రూ.124, మొక్కజొన్నకు రూ.135 పెంచారు. ఈసారి కంది, రాగులు, పొద్దు తిరుగుడు పంటలకు కొంత ఎక్కువగా పెరిగినప్పటికీ ప్రధాన పంటలైన వరి, పత్తికి మద్దతు ధరలను తగ్గించారు.

ఇదిలా ఉండగా సన్నరకాల వరి ధాన్యానికి కేంద్రం మద్దతు ధర ప్రకటించలేదు. జిల్లాలో ప్రధానంగా వరి, పత్తి, కంది, మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేస్తారు. ఎక్కువగా సాగయ్యే పంటలకు మద్దతును తగ్గించి, తక్కువ మొత్తంలో సాగు చేసే పంటలకు పెంచడం పట్ల రైతులు పెదవి విరుస్తున్నారు.

యేటా పెరుగుతున్న ఖర్చులు...

పంటల సాగుకు యేటా ఖర్చులు పెరుగుతున్నా యని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 3.42 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. దుక్కి దున్నింది మొదలు, నాట్లు వేయడం, కలుపు పనులు చేపట్టాల్సి ఉంది. ట్రాక్టర్ కిరాయిలు, కూలీలు, విత్తనాల రేట్లు ప్రస్తుతం ఆకాశాన్ని అంటుతున్నాయి. ఎకరాకు సగటున రూ.30 వేల నుంచి రూ.45 వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ఈ లెక్కన ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ మాత్రం సరిపోదని పేర్కొంటున్నారు. ఎకరా పత్తి సాగు చేస్తే ఏడు క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాకు రూ.7521 చొప్పున రూ.52,647 మాత్రమే గిట్టుబాటు అవుతుంది.

అందులో పెట్టుబడి రూ.45 వేలు పోను మిగిలేది రూ.7600 మాత్రమే. అందులో పంటను తరలించ డానికి కూలీలు, ఇతర ఖర్చులు పోను చేతికి వచ్చేది అంతంత మాత్రమే. పెరుగుతున్న ఖర్చులను అంచనా వేయకుండానే కేంద్రం వివిధ పంటలకు మద్దతు ధర ప్రకటించడం సమంజసం కాదనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. రెక్కల కష్టం కూడా మిగిలే పరిస్థితి లేదని వాపోతున్నారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

నస్పూర్, జూన్ 25: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కలెక్టరేట్ ఎదుట భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయు) ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ మోతిలాల్‌కు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.బ్రహ్మానందం మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను మార్చివేసి 4 లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చిందన్నారు. కార్మికులు, సంఘాలు కలిసి సాధించుకున్న అనేక త్యాగాలను, చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అదానీ, అంబానీలకు కట్టబెట్టె విధంగా కార్మిక చట్టాల్లో మార్పులు తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షుడు టి.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జాఫర్, నాయకులు మల్లన్న, సదానందం, సోమన్న, గణేష్, సాజిత్, అరుణ, పాల్గొన్నారు.

● వేతనాలు చెల్లించాలి

ప్రీ మెట్రిక్ హాస్టల్ వర్కర్స్‌కు ఆరు మాసా లుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్‌కు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. హాస్టల్స్‌లో చాలా కాలంగా పని చేస్తున్న కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ శాఖ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 25: రాష్ట్ర సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర స్త్రీ శిశు దివ్యాంగుల శాఖ సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై దృష్టి సారించాలని, సకాలంలో పోషకాహారం అందించాలన్నారు. బాలామృతం, పోషకాహారం సకాలంలో పంపిణీ చేయాలన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 4 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని 895 అంగన్‌వాడీ కేంద్రాలు, 74 మిని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేవలందిస్తున్నామన్నారు. 7 నెలల నుంచి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 2.5 కేజీల బాలమృతంతోపాటు నెలకు 16 కోడిగుడ్లను అందిస్తున్నామన్నారు. జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, బాలల పరిరక్షణ అధికారి ఆనంద్, సీడీపీవోలు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 25: వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు కుటుంబ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో అనిత పేర్కొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న డీఎంహెచ్‌వో

మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈ నెల 27 నుంచి అవగాహన కల్పించాలన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్‌లు నీరజ, ప్రశాంతి, వెంకటేశ్వర్లు, దామోదర్, రాజేశ్వర్, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

ఎంపీగా వంశీకృష్ణ ప్రమాణ స్వీకారం



పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేస్తున్న వంశీకృష్ణ, శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మందమర్రిటౌన్, జూన్ 25: పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన గడ్డం వంశీకృష్ణ లోక్‌సభలో మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన సింగరేణి కార్మికుని దుస్తులు ధరించి ప్రమాణ స్వీకారం చేశారు. దివంగత కాకా వెంకటస్వామి మనవనిగా, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి తనయునిగా ఎంపీగా పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. పలువురు నాయకులు డిల్లీకి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. తవక్కల్ విద్యాసంస్థల నిర్వహకుడు ఎండీ అజీజ్, నాయకులు రఘునాథ్‌రెడ్డి, పల్లె రాజు, ముజాయిద్, శివకిరణ్, సత్యపాల్ పాల్గొన్నారు. ఎంపీగా వంశీకృష్ణ ప్రజల సంక్షేమానికి పాటుపడతారని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం యాదవ్ తెలిపారు. పాత బస్టాండ్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి బాణాసంచా కాల్చారు. ప్రజలకు పులిహోర, స్వీట్లు పంపిణీ చేశారు. గడ్డం వంశీకృష్ణ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. తిరుమల్, నర్సింగ్, పాషా, కిరణ్, జావేద్‌ఖాన్, ఇసాక్ పాల్గొన్నారు.

చెన్నూరు: ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రమాణ స్వీకరాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని ఎంపీ ఇంట్లో కలిసిన నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మూలరాజిరెడ్డి, సతీష్, బాపురెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

ఆలయ దుకాణాల వేలం

చెన్నూరు, జూన్ 25: చెన్నూరులోని మదన పోచమ్మ దేవాలయంలో ఒక సంవత్సర కాలానికి కొబ్బరికాయలు, పూజా సామగ్రి, కిరాణ సామగ్రి, ఆట వస్తువులు, శీతల పానియాలు అమ్ముకోవడానికి దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రాజమౌళి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో కురుమ అన్వేష్‌గౌడ్ రూ.2 లక్షలకు దక్కించుకున్నారు. ఆలయ ఈవో ముక్త రవి, అర్చకులు పాల్గొన్నారు.

నేడు ఊరు పోచమ్మ కొలుపు

చెన్నూరు, జూన్ 25: మండలంలోని గంగారంలో బుధవారం ఊరి పోచమ్మ కొలుపు నిర్వహిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం వరకు ఉంటుందని, గ్రామానికి ఇతర గ్రామాల నుంచి ఎవరు రావద్దని పేర్కొన్నారు. ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, అందరు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలకు కొలుపు కొలుస్తున్నట్లు తెలిపారు.

నేడు ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలలు బంద్

మంచిర్యాల అర్బన్, జూన్ 25 : ప్రైవేటు పాఠశాలల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పట్టణంలోని విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఏబీవీపీ నాయకురాలు అక్షిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లో అధిక ఫీజులను తగ్గించాలని, పర్మిషన్ లేని పాఠశాలలను వెంటనే మూసివేయాలని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ బంద్‌కు అందరు సహకరించి విజయవంతం చేయాలని ఆమె కోరారు.

బెల్లంపల్లి: ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చేపట్టాలని, అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.

ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు



మౌన ప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు, రఘునాథ్

ఏసీసీ, జూన్ 25: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి చీకటి రోజని సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్చనటెక్స్ చౌరస్తా నుంచి గాంధీ పార్కు వరకు బీజేపీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ నిరసిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్‌తో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ బీజేపీపై దుష్ప్రచారం చేస్తుందని, వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు 75 సార్లు రాజ్యాంగాన్ని మార్చిందన్నారు. ఆనాడు విధించిన ఎమర్జెన్సీని చీకటి రోజులుగా భావిస్తూ వ్యతిరేక దినంగా జరుపుకొంటున్నామన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ దేశానికి మాయని మచ్చ అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం 21 నెలల పాటు ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను అరెస్టు చేసి జైళ్లలో పెట్టారన్నారు. అనంతరం గాంధీ పార్కు వద్ద మౌన దీక్ష చేపట్టారు. నాయకులు పురుషోత్తం, జైన్, అశోక్, ఏమాజీ, శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే పోలీస్ నైట్‌హాల్ట్



ఆస్నాద్ గ్రామంలో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

చెన్నూరు, జూన్ 25: పోలీసులపై ప్రజలకు నమ్మకం కల్పిస్తూ ప్రజలతో మమేకమవుతూ సమస్యలను పరిష్కరించడానికి గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆస్నాద్ గ్రామంలో నైట్‌హాల్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ పోలీస్ నైట్‌హాల్ట్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని ఇతర శాఖలకు సిఫారసు చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలందరు కలిసి మెలిసి ఉండాలని, ఎలాంటి ఘర్షణలకు పాల్పడవద్దని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలోని విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, చెన్నూరు టౌన్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ శ్వేత, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

మందమర్రిరూరల్, జూన్ 25: ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో రాజేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భీమారం, జూన్ 25: భీమారం సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా బుధవారం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఏఈ కుమారస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సింగరేణిని ప్రైవేటీకరించేందుకు మోదీ కుట్ర

● మావోయిస్టు కార్యదర్శి ప్రభాత్

మంచిర్యాల, జూన్ 25 (ఆంధ్రజ్యోతి): సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరించేందుకు ప్రధాన మోదీ కుట్రలు పన్నుతున్నాడని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. అందులో భాగంగానే హైద్రాబాద్‌లో వేలం ప్రారంభించారని పేర్కొన్నారు. గతంలో వేలం వేసి రద్దయిన కోయగూడెం, సత్తుపల్లితోపాటు మందమర్రి ఏరియాలోని శ్రావణపల్లి గనిని కలిపి వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా గనులను సింగరేణికి కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని, ఈ విషయమై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కోల్‌బెల్ట్‌లోని ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కార్మికుల పోరాటలతో కలిసి ఉద్యమించడం ద్వారా బొగ్గు గనులు సింగరేణికే దక్కేలా కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా వీదిలో పోరాటాలు డిల్లీలో అలాయ్ బలాయ్ లాగా అవకాశవాదంగా వ్యవహరిస్తూ కార్మికులను మభ్యపెట్టే చర్యలకు పాల్పడితే కేసీఆర్‌కు సింగరేణి కార్మిక వర్గం చెప్పిన గుణపాఠమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కూడా చెబుతారని పేర్కొన్నారు. బీజేపీ మోదీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా సింగరేణి గనులను సాధించడమే లక్ష్యంగా క్రియాశీల పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జాతీయ సంఘాలు కార్పొరేట్‌లకు పరోక్షంగా ఉపయోగపడే రీతిలో వ్యవహరిస్తే కార్మికులే తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు.

ప్రజాపాలన కేంద్రం వద్ద పడిగాపులు



కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్న దరఖాస్తుదారులు

బెల్లంపల్లి, జూన్ 25: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రజాపాలన కేంద్రం వద్ద దరఖాస్తు చేసుకోవడానికి ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. దరఖాస్తులు స్వీకరించే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సమయ పాలన పాటించడం లేదని, దీంతో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజాపాలన కేంద్రంలో ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్పడం, సందేహాలు అడిగితే మాకేం తెలియదని దురుసుగా వ్యవహరిస్తున్నారని దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రజాపాలన కేంద్రంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు దరఖాస్తుదారులు కోరుతున్నారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల విరాళం



విరాళం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

దండేపల్లి, జూన్ 25: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ.10వేల విరాళాన్ని అందజేశారు. 2003-2004లో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి నాటి ఉపాధ్యాయుడు సంగర్స్ రాజేశ్వర్‌రావు చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు బీసగొని శంకర్‌గౌడ్‌కు విరాళం అందజేశారు. తాగునీటి కోసం మోటార్ కోసం రూ. 10వేల విరాళాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్య పార్య ప్రణాళికపై శిక్షణ

కన్నెపల్లి, జూన్ 25: జన్కాపూర్ రైతు వేదికలో మంగళవారం కన్నెపల్లి, ఆకెనపల్లి గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పార్య ప్రణాళికపై శిక్షణ నిర్వహించారు. 3, 6 సంవత్సరాల పిల్లలకు నేర్పించాల్సిన విద్యపై అవగాహన కల్పించారు. రీసోర్స్‌పర్సన్ మమత, సూపర్ వైజర్లు స్రుజ, ఇందిర, సుజత, తదితరులు పాల్గొన్నారు.

